
జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..
శుక్రవారం
15-05-2026
జిల్లా వార్తలు
WWW. DASHANEWS. COM

# సూర్యాపేట మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- సెక్యులర్ భావజాలంతో దక్షిణ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది.
- సీనియర్ నాయకులను గౌరవించుకునే సాంప్రదాయం కాంగ్రెస్ పార్టీదే.
- 19వ వార్డు బిజెపి కౌన్సిలర్ కీర్తి లవన్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**దశ సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంతన్న, జిల్లా మంత్రివర్యులు ఉత్తమన్న చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సూర్యాపేట 19వ వార్డు బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ లు అన్నారు. 19వ వార్డుకు చెందిన 100 మంది యువకులతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బిజెపి కౌన్సిలర్ కీర్తి లవన్ కు గురువారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. సెక్యులర్ భావజాలంతో కాంగ్రెస్ పార్టీ దక్షిణ భారతదేశంలో ఐదు రాష్ట్రాలకు నాలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉందన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని సర్పంచ్ ఎన్నికలతో పాటు సూర్యాపేట మున్సిపల్ ఎన్నికలలో 34 మంది కౌన్సిలర్లు గెలుపొందినట్లు మరో నలుగురు ఇండిపెండెంట్ లు మద్దతు ఇచ్చినట్లు తెలిపారు. మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి పార్టీ విధానాలను నిరసిస్తూ బిజెపి కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సూర్యాపేట మున్సిపాలిటీ అభివృద్ధికి చేసింది శూన్యం అన్నారు. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దనే ఉందని జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని భావించి కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ ను తమ పార్టీ కౌన్సిలర్లతో సమానంగా గౌరవిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి,మున్సిపల్ వైస్ యండి షఫీ ఉల్లా,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు,గుణగంటి హేమ సతీష్, చిలుముల సునీల్ రెడ్డి, సీనియర్ నాయకులు పోలగాని బాలు గౌడ్, మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, 19వ వార్డు కాంగ్రెస నాయకులు బొప్పాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 20న హైదరాబాద్ లో మందుల షాపులు బంద్



**దశ, హైదరాబాద్ :** ఇఫార్మసీ, ధరల సమస్య, కెమిస్టులు, రోగుల భద్రతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎటువంటి నిర్దిష్టమైన విధానపరమైన చర్యలు తీసుకోకపోవడంతో ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ఏఐఓసీడీ) ఈ నెల 20వ తేదీన దేశ వ్యాప్తంగా ఒక రోజు బంద్ కు పిలుపునిచ్చింది. ఏఐఓసీడీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీన బంద్ కు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఘిసులాల్ జైన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా జరగనున్న బంద్ పై జరిగిన ప్రత్యేక సమావేశంలో చర్చించి బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న సభ్యులందరూ బంద్ లో పాల్గొని మందుల షాపులను మూసివేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ప్రతినిధులు సంజయ్ కుమార్ మోడీ, చౌదరి, ఆనంద్ కుమార్ గౌడ్, మందా సూర్యప్రకాష్, నవనీత్ అగర్వాల్, వికాస్ అగర్వాల్, సుధీర్ గుప్తా, డి.నాగభూషణం, ఎమ్మాడి రాములు, వై.అరవింద్ కుమార్, సతీష్ కుమార్, అరవింద్ కుమార్ అగర్వాల్, మేమత్ కుమార్, రామ్ ప్రకాష్ అగర్వాల్, శరద్ గుప్తా, కేశవ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.


## నాగోల్ సర్కిల్ ఆఫీస్ పారిశుద్ధ్య కార్మికులు విధుల బహిష్కరణ



**దశ, పెద్ద అంబర్పేట :** మల్కాజ్‌గిరి మున్సిపాలిటీ పెద్ద అంబర్ పేట్ జోన్ పరిధిలోని నాగోల్ సర్కిల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులు ఆందోళన చేపట్టారు. గత రెండు నెలలుగా జీతాలు రాక గత ఎనిమిది నెలలుగా పెంచిన జీతాలు, పీఎఫ్ చెల్లింపులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్మికులుగా తమకి ఇవ్వాల్సిన చీపుర్లు, నూనె, షూస్ మరియు సేఫ్టీ జాకెట్స్ కూడా అధికారులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఆందోళన చేస్తున్న కార్మికులకి సీఐటీయూ నాయకులు మద్దతుగా ఆందోళన లో పాల్గొన్నారు. పలుమార్లు అధికారులకు వినతులు ఇచ్చినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కార్మికులు మండిపడ్డారు. "ఎంత మంది కమిషనర్లు మారినా మా సమస్యలు మాత్రం మారడం లేదు ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదు. మేమేం చేయాలి" అంటూ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద అంబర్‌పేట్ ప్రాంతంలో సుమారు 200 మంది మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బంది విధులు బహిష్కరించడంతో పారిశుద్ధ్య పనులు నిలిచిపోయాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తమ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సోమవారం నుండి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

- హయత్‌నగర్ సీఐ నాగరాజు



**దశ, హయత్‌నగర్:** ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని హయత్‌నగర్ సీఐ నాగరాజు సూచించారు. హయత్‌నగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో విడుదల చేసిన సూచనల పోస్టర్‌ను వివరించిన సీఐ నాగరాజు, ఇంట్లో పనిచేసే పనిమనుషులు, వాచ్‌మన్‌లు, డ్రైవర్లు, కుక్‌లు, కిరాయిదారుల పూర్తి వివరాలను తప్పనిసరిగా సమీప పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయించాలని తెలిపారు. వారి ఆధార్ కార్డు, ఫోటోలు, చిరునామా ధృవీకరణ పత్రాలు, మొబైల్ నంబర్లు వంటి వివరాలు సేకరించడం ద్వారా నేరాలను నియంత్రించవచ్చన్నారు. అలాగే ఇంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, బ్యాంక్ వివరాలు, ATM పిన్‌లు ఇతరులతో పంచుకోకపోవడం, అపరిచితులపై అప్రమత్తంగా ఉండడం అవసరమని సూచించారు. గృహిణులు, వృద్ధులు ఒంటరిగా ఉన్న ఇళ్లలో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద ఫోన్ కాల్స్ లేదా మోసపూరిత ఘటనలు ఎదురైతే వెంటనే Dial 100 లేదా 112కు సమాచారం అందించాలని కోరారు. పోలీసులకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొంటూ, "మీ అప్రమత్తత - మీ భద్రత - మీ కుటుంబ భద్రత" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సీఐ నాగరాజు తెలిపారు.

## వనమాను సన్మానించిన మంత్రి తుమ్మల

**దశ, పాల్వంచ:** రాష్ట్ర రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన ఇద్దరు సీనియర్ నేతల భేటీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆసక్తిని రేకెత్తించింది. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పాల్వంచలోని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వనమా దంపతులను మంత్రి తుమ్మల ఆత్మీయంగా సన్మానించి, వారి ఆయురారోగ్యాల గురించి ఆరా తీశారు. రాజకీయాల్లో తుమ్మల నాగేశ్వరరావు నలభై సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా వనమా వెంకటేశ్వరరావు ఆయనకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. గత 40 ఏళ్లుగా తమ మధ్య కొనసాగుతున్న రాజకీయ, వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఇద్దరు నేతలు పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వనమా వెంకటేశ్వరరావు ఐదు దశాబ్దాల రాజకీయ ప్రస్థానాన్ని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా కొనియాడారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులుగా వనమా అందించిన సేవలు మరువలేనివని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల మనసుల్లో వనమా చెరగని ముద్ర వేసుకున్నారని ప్రశంసించారు.



## జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన చిలుక మధుసూదన్ రెడ్డి

**దశ, అబ్దుల్లాపూర్‌మెట్:** అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మెట్రో ఉదయం రిపోర్టర్, లష్కర్‌గూడెం గ్రామ నివాసి పంది జగదీష్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి గురువారం ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మధుసూదన్ రెడ్డి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబానికి తక్షణ అవసరాల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. జగదీష్ కుమార్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన, జర్నలిస్టులు సమాజానికి అందిస్తున్న సేవలు అమూల్యమని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందించేలా తాను తోడ్పాటును కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర మంత్రులు



**దశ పాలేరు:** రాష్ట్ర రైతాంగం పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలంగాణా పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కూసుమంచి మండలం పాలేరులో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి ధాన్యం సేకరణ, తూకం, నాణ్యత ప్రమాణాలు, నిల్వ ఏర్పాట్లు తదితర అంశాలను మంత్రులు పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన చివరి గింజ వరకూ మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లతో ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 82 నుంచి 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం హమాలీలు, లారీ వాహనాల కొరత వంటి సమస్యలు ఉన్నాయని మంత్రి తెలిపారు. సాధారణంగా బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి హమాలీలు వస్తారని, ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు, బీహార్‌లో వ్యవసాయ సీజన్ పొడిగింపు కారణంగా హమాలీల కొరత తీవ్రంగా ఉందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఆ సమస్య పరిష్కారానికి అత్యవసర చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. రవాణా సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. వచ్చే 15 రోజుల పాటు లారీలు, డీసీఎంలను ఇతర అవసరాలకు కాకుండా ధాన్యం రవాణాకే వినియోగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ధాన్యం రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంత్రులు జిల్లాల వారీగా పర్యటిస్తూ కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షిస్తున్నారని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

## ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధికారులపై వేధింపులు ఆపాలని అదనపు కలెక్టర్‌కు వినతి



**దశ, ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వేధింపులు ఆపాలని, అక్రమ కేసులను నిరోధించాలని, మున్సిపల్ పాలనా వ్యవహారాలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిపాలనలో రాజకీయ జోక్యాలు పెరగడం వల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మున్సిపల్ పాలన ప్రశాంత వాతావరణంలో కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ ముత్యాల శ్యామల మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతులను కాపాడాలని, మున్సిపల్ అధికారులపై అనవసర ఒత్తిళ్లు, అక్రమ కేసులు నమోదు చేయకుండా జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్‌లో అగ్ని ప్రమాదం.. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు.



**దశ, హయత్ నగర్ :** హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం అగ్ని ప్రమాదం కలకలం రేపింది. సాయంత్రం సుమారు 5:20 గంటల సమయంలో హయత్‌నగర్ ప్రాంతంలోని జయశ్రీ ఎలక్ట్రానిక్స్ షాప్, లక్ష్మీనరసింహ కార్ డెకార్స్, ఒక ఫర్నిచర్ దుకాణం మరియు సమీపంలోని మరికొన్ని షాపుల్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే హయత్‌నగర్ పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అప్రమత్తంగా వ్యవహరించిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చి మరింత వ్యాపించకుండా నియంత్రించారు. ఈ ఘటనలో జయశ్రీ ఎలక్ట్రానిక్స్ షాప్‌తో పాటు ఫర్నిచర్ దుకాణానికి భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చింది. అగ్ని ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## బండి సాయి భగీరథ్ నీ తక్షణమే అరెస్టు చేయాలి

- బీవీఎం రాష్ట్ర అధ్యక్షులు భూంపల్లి రవితేజ డిమాండ్




**దశ ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా బీవీఎం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఈ నెల మే 8న బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ టెన్త్ క్లాస్ చదువుతున్న 17 సంవత్సరాల మైనర్ బాలిక కి మద్యం తాగిపించి హత్యచారం చేశాడు.ఈ విషయంపై బాధిత కుటుంబ సభ్యులు అదే రోజు సాయంత్రం మొయినాబాద్ పిఎస్ లో కంప్లైంట్ చేయడానికి వెళితే ఈ కేసులో పెద్దపెద్ద నాయకుల వారి పేర్లు ఉన్నాయి కాబట్టి. ఇలా పెద్ద నాయకుల పేర్లు ఉంటే మీకు ఇబ్బంది జరుగుతుందని మేము కంప్లైంట్ తీసుకోము అని దాదాపు 6 గంటల వరకు బాధిత కుటుంబాన్ని పిఎస్ లోనే భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందన్నారు. బాధితురాలు న్యాయం కోసం పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరిగితే న్యాయం దొరకని దౌర్భాగ్య పరిస్థితిలో దేశం ఉందన్నారు. ఈ బండి భగీరథ్ గతంలో మహీంద్రా యూనివర్సిటీలో కూడా మద్యం మత్తులో ఉండి ఇతర విద్యార్థులపై పిడుగులతో రౌడీగా ప్రవర్తించిన ఘటనలు చూడడం జరిగింది. ఇలాంటి రౌడీపై అమ్మాయి ఫోక్సో కేసు పెడితే బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రి అహంకారంతో FIR కాకుండా అడ్డుపడుతూ కొడుకును కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ ఘటనపై బీజేపీ రాష్ట్ర ఎమ్మెల్యేలు ఎంపీలు మౌనం వహించడం సిగ్గుచేటు అని బాధితురాలి పక్షణ ఉండాలని బాధితురాలికి న్యాయం జరిగే వరకూ బిజెపి ఎమ్మెల్యేలు బిజెపి ఎంపీలు పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. పేదవారికి ఒక న్యాయం రాజకీయ నాయకులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. మైనర్ బాలికకు న్యాయం న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా బాధితురాలికి న్యాయం జరిగే వరకూ ఐక్య విద్యార్థి ఉద్యమాలు చవిచూడక తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీవీఎం నాయకులు మనోజ్ కిషోర్ పాండు శ్యామ్ రాహుల్ అవినాష్ శ్రీమాన్ వినయ్ నీలేష్ రవితేజ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా డా. పిడమర్తి రవి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కొండమీది గోవిందరావు



**దశ సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక వందల కేసులు, నిర్భంధాలు ఎదుర్కొని, అందరికంటే ఎక్కువ రోజులు జైలు జీవితం గడిపి తెలంగాణ రాష్ట్రం సాధించి, ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలే ముఖ్యమంత్రులు, మంత్రులు అయ్యి స్వరాష్ట్ర పాలన జరిపించుకోవటానికి మార్గదర్శి అయ్యిన ఉన్నత విద్యావంతుడు డా. పిడమర్తి రవి జన్మదినం సందర్భంగా సూర్యాపేట జిల్లాకేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో జఫన్య, ఎడ్వర్డ్, జానకిరాములు, సంజయ్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..
శుక్రవారం 15-05-2026
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఖమ్మం | వైరా | సత్తుపల్లి | పాడేరు | మధిర
భద్రాద్రి కొత్తగూడెం | కొత్తగూడెం | ఇల్లందు | పినపాక | భద్రాచలం | అశ్వరావుపేట
WWW.DASHANEWS.COM




## విద్యార్థినుల భవిష్యత్తుకు మెరుగైన వసతులు

❖ కేజీబీవీ అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమీక్ష



**దశ, మణుగూరు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ గిరిజన మరియు విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (TGE WIDC) ఆధ్వర్యంలో చేపడుతున్న కేజీబీవీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి పనులపై గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని ఆధునిక సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పాఠశాల భవనాల నిర్మాణం, మౌలిక వసతుల విస్తరణ, హాస్టల్ సదుపాయాలు, తాగునీరు, పారిశుధ్యం మరియు భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విద్యార్థినులకు సురక్షితమైన మరియు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో AEలు M సత్య శ్రీనివాస్ , SD యూసుఫ్ అలీ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎడవల్లి కృష్ణని కలిసిన రాయల శాంతయ్య బృందం



**దశ, పాల్వంచ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మున్సిపాలిటీ ఎడవల్లి కృష్ణ అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా వారి నివాసంలో గురువారం పాల్వంచ పట్టణ ప్రముఖులు రాయల శాంతయ్య కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎడవెల్లి కృష్ణని సన్మానించి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్‌లో రాజకీయ జీవితం మంచిగా ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమములో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, సకినాల వెంకటేశ్వరావు, కోటేశ్వరరావు, ఏలూరి రాజేష్ కుమార్, గులాం మతీన్, వెలిశాల రమేష్, సాంబయ్య, లోగానీ మురళి, రామ్ నాయక్, మహేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండగ స్నేహభావంతో జరుపుకోవాలి

❖ మణుగూరు DSP రవీందర్‌రెడ్డి




**దశ, మణుగూరు:** బక్రీద్ పండుగ నేపథ్యంలో మణుగూరు పట్టణంలో సబ్ డివిజన్ కార్యాలయంలో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మణుగూరు DSP రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని, ఎక్కడైనా గోవులు రవాణా చేస్తే పోలీస్‌కు వెంటనే సమాచారం అందజేయాలన్నారు. సోషల్ మీడియాలో హిందూ, ముస్లిం, ఘటనలో వివిధ వివాదస్పదమైన వాఖ్యలు చేయడం గాని, అనుబంధ విషయాలపై తప్పుడు ప్రచారం చేయవద్దన్నారు. అనుమాన వొచ్చిన, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే మెసేజ్ లు వొచ్చిన స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అందరూ కలిసి మెలిసి బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో బక్రీద్ పండుగ నేపథ్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా భక్తిభావంతో బక్రీద్ పండుగ జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశానికి మణుగూరు సబ్‌డివిజన్ పరిధిలో గల మణుగూరు, ఏడూళ్లబయ్యారం, అశ్వాపురం సీఐలు వెంకటేశ్వరరావు, నాగబాబు, అశోక్‌రెడ్డి, ఎస్ఐ నగేష్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ ప్రసాద్, పశు వైద్యాధికారులు, వివిధ శాఖల అధికారులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం సోదరులు, హిందువు సోదరులు పాల్గొన్నారు.

## BRS పార్టీ నుండి కోలేటి భవానీశంకర్ సస్పెండ్



**దశ, పినపాక:** BRS పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా, పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న పినపాకకు చెందిన కోలేటి భవానీశంకర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు పినపాక మండల BRS పార్టీ అడహాక్ కమిటీ తెలిపింది. గురువారం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కమిటీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పినపాక మండల అడహాక్ కమిటీ అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ BRS పార్టీలో కొనసాగుతూ ప్రధాన వైరిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మంత్రిని పొగుడుతూ ప్రెస్‌నోట్లు విడుదల చేయడం, ప్రెస్‌మీట్లు పెట్టడం తప్పుగా నిర్ధారించామన్నారు. పినపాకకు చెందిన నాయకుడు ఇతర మండలాల్లో గల BRS నాయకులకు ఫోన్లు చేసి కాంగ్రెస్ పార్టీ మంత్రిని కలుద్దామని, సంబరాలల్లో పాల్గొనాలని అడగటం కూడా తప్పుగా తేల్చడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని పినపాక మండలానికి చెందిన BRS పార్టీ కుటుంబసభ్యులు అందరూ గమనించాలని కోరారు. ఈ సమావేశంలో BRS పార్టీ నాయకులు పొనుగోటి భధ్రయ్య, దాట్ల వాసుబాబు, PACS చైర్మన్ రవివర్మ, పోలిశెట్టి సత్తిబాబు, గుమ్మడి గాంధీ, రాయల బాబు, బత్తుల వెంకటరెడ్డి, దొడ్డా శ్రీనివాస్ రెడ్డి, కొండేరు నాగభూషణం, ముక్కు నాసర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



❖ కాకర్లపల్లి కొనుగోలు కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర ఆగ్రహం

**దశ, సత్తుపల్లి:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరి, మొక్కజొన్న కొనుగోళ్లలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఈ సందర్భంగా మండిపడ్డారు. కొనుగోళ్లు ప్రారంభమైన 45 రోజుల తర్వాత ఇప్పుడు మంత్రులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయడం ప్రభుత్వం రైతుల పట్ల ఎంత చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందో అర్థమవుతోందన్నారు. కేసీఆర్ గారి హయాంలో కోతలకు ముందే సమీక్షలు నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గింజ కొనుగోలు చేశారని గుర్తు చేశారు. కరోనా సమయంలో కూడా రైతులను ఆదుకున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వం కావాలనే కొనుగోళ్లు ఆలస్యం చేయడంతో రైతులు ప్రైవేట్ మిల్లర్లను ఆశ్రయించి ఆంధ్రప్రదేశ్‌లోని మండపేట, పెద్దాపురం ప్రాంతాలకు పచ్చి వడ్లు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. మొక్కజొన్న కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు క్వింటాకు రూ.800 వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీలు లేక, బస్తాలు లేక, కొనుగోళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతు భరోసా, రైతు బీమా అమలులో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రాజకీయ జోక్యం పెరిగిపోయిందని, కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే బస్తాలు, కొనుగోళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు. సత్తుపల్లి డివిజన్‌లో భారీగా ధాన్యం ఉన్నప్పటికీ కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని, ప్రైవేట్ మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం తప్పుడు వైఖరిని విడనాడి మిగిలిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకర్లపల్లి గ్రామ రైతులు, సత్తుపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## BTPS నూతన రైల్వేలైన్ భూసేకరణ పెసా గ్రామసభ వాయిదా

**దశ, మణుగూరు :** మణుగూరు మండలం, విపుల సింగారం పిసా గ్రామ సభ మరియు గ్రామ పంచాయతీ పరిధిలో BTPS నూతన రైల్వే మార్గం కొరకు జరిగిన భూసేకరణ పిసా గ్రామసభను గ్రామస్థులందరూ కలిసి ఏకగ్రీవంగా వాయిదా వేస్తూ తీర్మానించారు. విప్పలసింగారం గ్రామ సర్పంచ్ పాల్వంచ రాములు గురువారం మాట్లాడుతూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం ఆర్ & ఆర్ పరిహారం, ఉద్యోగం కల్పన చేయాలని తెలిపారు. పీసా కమిటీ మండల అధ్యక్షులు సోడే రవి గారు మాట్లాడుతూ ఈ రోజు అనగా 14052026 గ్రామ సభ అనగా నిన్న రాత్రి 13052026 గ్రామస్తులకు సమాచారం ఇవ్వడం చట్ట బద్ధం కాదు అని అన్ని చట్ట ప్రక్రియలు పాటించిన తర్వాతనే పిసా గ్రామసభ నిర్వహించాలని మరియు పాత తేదీ.07052026 నాటి తేదీతో నోటీసు పంపించడం పట్ల గ్రామస్థులు విస్మయం వ్యక్తం చేశారు. గ్రామస్థులు మరియు నిర్వాసితులు కోరినట్లు చట్ట ప్రకారం అన్ని ప్రక్రియలు పాటించిన తర్వాత భూసేకరణ ప్రక్రియ చేపట్టాలని కోరుతూ గ్రామస్థులందరూ మరియు నిర్వాసిత రైతులందరూ కలిసి గ్రామ సభను వాయిదా వేస్తూ తీర్మానించడం జరిగినది అని తెలిపారు.

# డి సాయి భగీరధ్ ను వెంటనే అరెస్ట్ చేయాలి

*BSP జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు*



**దశ, ఖమ్మం:** మైనర్ బాలికపై లైంగిక వేధింపులు మరియు అత్యాచారయత్నానికి పాల్పడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరధ్ ను తక్షణమే అరెస్ట్ చేయాలి అని బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. గురువారం ఖమ్మం లో జరిగిన పార్టీ సమావేశం లో *జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు మరియు పార్లమెంట్ ఇంచార్జ్ బుర్ర ఉపేంద్ర సాహు సంయుక్తం గా మాట్లాడుతూ బండి భగీరధ్ పై పోక్సో కేసు నమోదు అయి వారం కావొస్తున్న ఇప్పటి వరకు అరెస్ట్ చేయకపోవడం చాలా బాధాకరం. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి బయపడి బాధిత కుటుంబానికి అన్యాయం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉంది అని చెప్పే మాటలు అన్ని అబద్ధాలు అని అన్నారు. ఈ ప్రభుత్వంలో చట్టాలు ఉన్నతమైన వర్గాల ప్రజలకు ఒకరకంగా మరియు సామాన్య ప్రజలకు ఒకరకంగా అమలు చేస్తున్నారు . అందువల్లనే ఇప్పటివరకు బండి భగీరథును అరెస్టు చేయలేదు,తక్షణమే ఈ ప్రభుత్వం తనని అరెస్టు చేయాలి, లేనిపక్షంలో అరెస్ట్ చేసే అంతవరకు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని అన్నారు. ఈ సమావేశంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి పల్లెపొంగు విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రామయ్య, జిల్లా కార్యదర్శి&పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ బుర్ర ఉపేందర్, చేకూరి సత్యనారాయణలు పాల్గొన్నారు.

## పద్మశ్రీ వన జీవి రామయ్య జ్ఞాపకార్థం జూన్ నెలలో స్మారక చిహ్నానికి శంకుస్థాపన

❖ రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**దశ, ఖమ్మం :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రజా దర్బార్‌లో వన జీవి రామయ్య భార్య జానమ్మకు హామీ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ లోని సత్యనారాయణపురం క్లస్టర్ పరిధిలో గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రజాదర్బార్ కు వచ్చిన ఏదులాపురం మున్సిపాలిటీ 15 డివిజన్లకు సంబంధించిన ప్రజలు నుంచి అప్లికేషన్లు తీసుకుని, వారి సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చాను. పద్మశ్రీ వన జీవిరామయ్య జ్ఞాపకార్థం జూన్ నెలలో స్మారక చిహ్నానికి శంకుస్థాపన చేస్తాం. రామయ్య గారి భార్య జానమ్మకు తప్పకుండా పింఛన్ అందజేస్తామని ప్రజాదర్బార్ కు వచ్చిన ఆమెకు హామీ ఇవ్వడం జరిగింది. ప్రకృతి ప్రేమికుడు, వన సంరక్షకుడు, వృక్షోరక్షితి రక్షిత: అని చెట్ల పెంపకం కోసం కృషి చేస్తూ 1 కోటి పైగా చెట్లను నాటి, జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పద్మశ్రీ వనజీవి రామయ్య గారి స్మారకాన్ని ఏర్పాటు చేసుకుని వారిని గౌరవించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా, మున్సిపాలిటీని రెండు క్లస్టర్లుగా, కార్పొరేషన్ ను ఒక క్లస్టర్ గా ఏర్పరచుకొని పాలేరు నియోజకవర్గాన్ని మొత్తం 14 క్లస్టర్లుగా విభజించు కోవడం జరిగింది. ఇప్పటివరకు 11 క్లస్టర్లో ప్రజాదర్బార్ లో 16 వేల పైచిలుకు అప్లికేషన్లు వచ్చాయి. దాదాపు న్యాయమైన సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది. ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు, ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్, అడిషనల్ కలెక్టర్, 15 వార్డుల కౌన్సిలర్లు, జిల్లాలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, క్లస్టర్ పరిధిలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకులు, పోరాటయోధుడు కామ్రేడ్ నెల్లూరు శేషయ్య మృతి

❖ సందర్శించి సంతాపం తెలియజేసిన సీపీఐ నాయకులు



**దశ, మణుగూరు:** సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, మణుగూరు ప్రాంత పోరాటయోధుడు నెల్లూరి శేషయ్య గురువారం మరణించారు. విషయం తెలుసుకొని మణుగరు మండల సీపీఐ నాయకులు భౌతికగాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం తన నమ్ముకున్న సిద్ధాంతం కోసం కమ్యూనిస్టు పార్టీ లో పనిచేసే ఎంతోమందికి మంచి చేసిన మంచి వ్యక్తి నిరాడంబరుడు, నిజాయితీ గల వ్యక్తి నెల్లూరి శేషయ్య మరణించడం బాధాకరమని సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్గాల సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, సిపిఐ సీనియర్ నాయకులు ఎస్కే సర్వర్, మంగి వీరయ్య, ఏఐటీయూసీ మణుగూరు మండల గౌరవ అధ్యక్షులు తోట రమేష్,. కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, కందిమల్ల రామయ్య తదితరులు హాజరై ఘనంగా నివాళులర్పించారు.

## కాపు సామాజికవర్గ కళ్యాణ మండపానికి బోర్‌ను ప్రారంభించిన పినపాక MLA పాయం వెంకటేశ్వర్లు



**దశ, మణుగూరు:** మణుగూరు గుట్ట మల్లారంలో నిర్మిస్తున్న కాపు సామాజిక వర్గ కళ్యాణ మండపానికి నీటి సౌకర్యార్థం కోసం బోర్‌కు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసింది. ఈ బోర్‌ను గురవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నట్లు తెలిపారు. మున్నూరుకాపులు అన్ని రంగాలలో ముందుండాలని ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్నూరుకాపు సంఘం నాయకులు, సభ్యులు, సర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వార్డుమెంబర్ మోహన్‌ని పరామర్శించిన మాజీ జెడ్పీటిసి



**దశ, బూర్గంపాడు:** బూర్గంపాడు మండలం రెడ్డిపాలెం గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ ఉప్పరపల్లి మోహన్ ప్రమాదవశత్తు గాయపడిన విషయం తెలిసి బూర్గంపాడు మండల మాజీ జెడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత వారి నివాసానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేడగం శ్రీనివాస్ రెడ్డి, బిజ్జం వెంకటరామిరెడ్డి, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, బాదం అచ్చిరెడ్డి, మెట్టు నాగిరెడ్డి, పోతిరెడ్డి భాస్కర్ రెడ్డి, మధు, కందుల లక్ష్మణ్, గ్రామ పెద్దలు పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా, బాల్యం భవిష్యత్తుపై న్యాయ అవగాహన శిబిరం




**దశ, మణుగూరు:** మణుగూరు కోర్టులో న్యాయ సేవాసమితి ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, వాణిజ్య దోపిడిపై కోర్టు ఆవరణలో గురువారం అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాల అపహరణలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. అక్రమ రవాణాపై దృష్టిపెట్టి, అందరి భాగస్వామ్యంతో అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నారు. ఈ శిబిరంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురు కృష్ణ, ఉపాధ్యక్షులు పద్మావతి, కందిమళ్ల నర్సింహారావు, వాసవి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.